PRGI REGN NO: APTEL/26/A3695

నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE

TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :106 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : గురువారం - 01 అక్టోబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:106 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: THURSDAY 01 OCTOBER 2026 PAGES: 04 RS:01/

ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చ!
- ప్రపంచ శాంతి భద్రతలపైనా సమాలోచనలు



అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

'నో యూపీఐ డే' నిరసనను విరమణ

నిర్మలా సీతారామన్‌తో వ్యాపారవేత్తల భేటీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు మిగతా2లో...

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి

రూ.లక్ష కోట్లతో అభివృద్ధి.. రూ.26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు

ప్రతి ఎకరాకు నీరు.. గిడ్డంగులు, శీతల గిడ్డంగుల నిర్మాణం:మంత్రి సవిత



పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి

- 60 వేల మందికి ఇళ్ల స్థలాల పట్టాలు
- రూ.19 వేల కోట్ల రిజిస్ట్రేషన్ విలువ.. రూ.52 వేల కోట్ల మార్కెట్ విలువ



విజయవాడ,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'పేదల పట్టాల పండుగ' సభలో ఆయన మాట్లాడారు. పేదల ముఖాల్లో మిగతా2లో...



పంటలకు కనీస మద్దతు ధర పెంపు

- 2,610కు చేరిన క్వింటా గోధుమలు
- రబీపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- బిల్లీలో ట్రాఫిక్ పరిష్కారానికి చర్యలు
- ఏఐ సాయం తీసుకుంటామని వెల్లడి

అదనపు డిక్లరేషన్ తొలగింపు

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఫారం-6లో కీలక మార్పు చేసిన ఈసీ
- సర్ పూర్తయిన రాష్ట్రాలకు వర్తింపు



అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

- ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..
- దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు
- అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన..
- కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. మిగతా2లో...

ఏపీలో పెట్టుబడుల ప్రవాహానికి ముంబై రోడ్‌షో శ్రీకారం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను పారిశ్రామిక వేత్తలకు వివరించేందుకు, నూతన భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (అఐఎ) సంయుక్తంగా ముంబైలో బుధవారం భారీ 'ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ రోడ్‌షో' నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మిగతా2లో...

అక్టోబర్ 2న 'జైల్ భరో ఆందోళన'

- కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ,30(నేటి మినిట్ టు మినిట్): భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫోన్ సంభాషణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల అగ్రనేతలు ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా సమీక్షించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించారు. భారత్, అమెరికా మధ్య పరస్పర వాణిజ్యం, రక్షణ బలోపేతం, స్వచ్ఛ ఇంధన వనరులు, కీలక అధునాతన సాంకేతిక రంగాలలో సహకారాన్ని మరింత విస్తరించడంపై ఇద్దరు నేతలు దృష్టి సారించారు.ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించేందుకు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలు కొనసాగుతున్న తరుణంలో ఈ ఫోన్ కాల్ చర్చ జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తించింది. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన భద్రతా ఒప్పందాల అమలుపై నేతలిద్దరూ సమాలోచనలు జరిపినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. సైనిక రంగంలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఇరు దేశాల రక్షణ పరిశ్రమల అనుసంధానాన్ని వేగవంతం చేయడంపై చర్చించారు. రక్షణ రంగంతో పాటు అత్యాధునిక సాంకేతికతల బదిలీ, కృత్రిమ మేధ, పరిశోధనలలో సంయుక్తంగా అడుగులు వేయడంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఇంధన రంగంలో దేశ భద్రతను పటిష్టం చేసుకుంటూనే వాణిజ్య విస్తరణకు ఉన్న అవకాశాలను ఇరు దేశాలు సమీక్షించాయి. ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులు, సహజ వనరుల సరఫరాలో స్థిరత్వాన్ని సాధించేందుకు పరస్పర సహకారం కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వాణిజ్య సుంకాలు, మార్కెట్ భాగస్వామ్యంపై ఉన్న సవాళ్లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని భావించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (కాంప్రిహెన్సివ్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్) నూతన శిఖరాలకు చేర్చేందుకు నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. ప్రపంచ శాంతి, ప్రాంతీయ సుస్థిరత కోసం ఇరు దేశాల బలమైన మైత్రి ఎంతో కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ, పారిశ్రామిక స్థాయిలలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

ఆనందం చూడటం తన జీవితంలో గుర్తుండిపోయే రోజని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందన్నారు. **రూ.52 వేల కోట్ల మార్కెట్ విలువ** రాష్ట్రంలో ఇప్పటివరకు 60 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించినట్లు సీఎం తెలిపారు. ఈ పట్టాల రిజిస్ట్రేషన్ విలువ రూ.19 వేల కోట్లు కాగా, మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లుగా ఉందన్నారు. లబ్ధిదారులకు సగటున 130 చదరపు గజాల స్థలాన్ని అందించామని చెప్పారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. **పట్టాలను అమ్ముకోవద్దు.. కాపాడుకోవాలి** పేదలకు అందించిన స్థలాలు వారసత్వ ఆస్తులని, వాటిని అమ్ముకోవద్దని చంద్రబాబు సూచించారు. శాశ్వత నివాసాలను ఏర్పాటు చేసుకుని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించుకోవాలని కోరారు. పేదల ఆస్తులకు భద్రత, భరోసా కల్పించడంతో పాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేస్తున్నామని చెప్పారు. **అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని సీఎం తెలిపారు. రహదారుల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా డెల్టా, రాయలసీమకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. రాయలసీమను ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో 36 ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని, పేదలకు ఆదాయ మార్గాలు చూపి వారి జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర పెంపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రబీ పంటలకు సంబంధించి 2027-28 సీజన్‌కు మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జౌ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ.25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు 675 చొప్పున పెంపుదల చేశారు. ఆ తర్వాత రేప్‌సీడ్, ఆవాలకు క్వింటాలుకు 413 చొప్పున పెంచారు. మసూర్ పంటకు క్వింటాలుకు 390, బార్లీకి (జౌ) క్వింటాలుకు 136, శనగలకు క్వింటాలుకు 83, గోధుమలకు క్వింటాలుకు 25 చొప్పున పెంచారు. ఢిల్లీ ట్రాఫిక్ నిర్వహణను మెరుగు చేయడం కోసం 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' తీసుకురావాలని కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 1,529 ట్రాఫిక్ సిగ్నల్స్ స్థిరమైన మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్నాయి. అయితే 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వచ్చిన తర్వాత ఈ సిగ్నల్స్ ట్రాఫిక్ రద్దీకి తగ్గట్లుగా సిగ్నల్ సమయాన్ని అవే అడ్జస్ట్ చేసుకుంటాయి. దీనిని మూడు విడతలలో (ఫేజ్‌లలో) అమలు చేయనున్నామని తెలిపారు. వేర్వేరు కారిడార్లలో వేర్వేరు సమయాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తారు. ఇందుకోసం కేంద్రం 1,790 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌తో కలిపి రైన్యూవబుల్ ఎనర్జీ సరఫరా చేయడం కోసం 1.86 లక్షల కోట్ల అంచనాతో కూడిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ 111' పథకానికి కూడా మోదీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం ధార' పథకాన్ని తీసుకొచ్చింది. రూ. 1,86,405 కోట్లను ఈ పథకానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక, నూనె గింజల విషయానికొస్తే ఆవాల మద్దతు ధర క్వింటాలుకు రూ. 6,200 నుంచి రూ. 413 పెరిగి రూ. 6,613కి చేరిందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. అలాగే కుసుమలధర గత ఏడాది ఉన్న క్వింటాలుకు రూ. 6,540 నుంచి రూ. 675 పెరిగి రూ. 7,215కి చేరిందన్నారు. 2027-28 మార్కెటింగ్ సంవత్సరంలో 324 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించే మొత్తం విలువ రూ. 90,962 కోట్లుగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సుల ఆధారంగా, ఉత్పత్తి వ్యయం, 'ఎల్ నినో' ప్రభావంపై ఆందోళనలు, అలాగే అంతర్జాతీయ, దేశీయ ధరల పోకడలను పరిగణనలోకి తీసుకుని ఆరు రకాల రబీ పంటలకు కనీస మద్దతు ధర ను వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. 2026-27 పంట సంవత్సరానికి (జులై-జూన్) గోధుమల ఉత్పత్తి లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ 121 మిలియన్ టన్నులుగా నిర్దేశించింది. గోధుమ అనేది ప్రధాన రబీ (శీతాకాలపు) పంట. సాధారణంగా అక్టోబర్‌లో విత్తనాలు చల్లడం, ఏప్రిల్‌లో పంట కోత ప్రారంభమవుతాయి.

అదనపు డిక్లరేషన్ తొలగింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే వారికి సంబంధించిన ఫారం-6లో కీలక మార్పు చేసింది. సర్ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఫారం-6తో పాటు జత చేసిన అదనపు సర్ డిక్లరేషన్‌ను తొలగించింది. అదనపు నిబంధన కేవలం సవరణ ప్రక్రియ జరిగే సమయంలో మాత్రమే వర్తిస్తుందని, సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం వర్తించదని తెలిపింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కూడిన పూర్తిస్థాయి కమిషన్ ఈనెల 26న సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ఈసీ నిర్ణయం ప్రకారం, సర్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇకపై ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సాధారణ ఫారం-6ను మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం అదనపు డిక్లరేషన్ అందుబాటులో ఉంది. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే దరఖాస్తుదారులు తాము లేదా తమ తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు గతంలో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాల్లో ఉన్నారనే వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ అదనపు ప్రకటనను సర్ ప్రక్రియలో భాగంగానే ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే సవరణ పూర్తయిన ప్రాంతాల్లో దాని అవసరం ఉండదని స్పష్టం చేస్తూ తాజాగా ఆప్షన్‌ను తొలగించింది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్‌ను ఈసీఐనెట్ యాప్, పోర్టల్ నుంచి తొలగించారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) వెబ్‌సైట్లలోనూ ఇదే మార్పు చేశారు. ఇక ఆయా రాష్ట్రాల్లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పౌరులు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారం-6లో అవసరమైన వివరాలను మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఫారం- 6కు జత చేసిన అదనపు డిక్లరేషన్ కేవలం సర్ ప్రక్రియ కోసమేనని అందులో ఈసీ పేర్కొంది. సర్ అమలు లేని సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం వర్తించే సాధారణ ఫారమ్‌లనే ఉపయోగిస్తామని స్పష్టం చేసింది. దీంతో సర్ పూర్తయిన ప్రాంతాల్లో సాధారణ ఫారం-6 ప్రక్రియకు తిరిగి వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియలో అదనపు సర్ వివరాలను అడగడం ఇకపై ఉండదు. ఫారం-6కు సంబంధించిన మార్పులపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు రావటం ఇటీవల వివాదాస్పదంగా మారింది. ఫారం-6లో చేసిన మార్పుల అంశం గతంలో ఎన్నికల సంఘంలోనే చర్చనీయాంశమైంది. ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు అర్హులైన భారతీయ పౌరులు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారమ్‌గానే ఫారం-6ను రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 నిర్దేశిస్తుంది. ఈ ఫారమ్‌లో మార్పులు చేయడంపై ఎన్నికల కమిషనర్ వివేక్ జోషి,సుఖ్‌బీర్ సింగ్ సంధు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిబంధనల ద్వారా నిర్దేశించిన ఫారమ్‌ను సంబంధిత నిబంధనలను సవరించకుండా మార్చలేదని, అలాగే ఈసీఐనెట్‌లో ఫారం-6 దరఖాస్తు ప్రక్రియకు సర్‌కు సంబంధించిన అదనపు డిక్లరేషన్‌ను జత చేయడంపైనా సంధు అభ్యంతరం వ్యక్తం చేశారు.



అక్టోబర్ 2న 'జైల్ భరో ఆందోళన'

ముంబయి సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): ఎన్నికల సంఘం (ఈసీ) తీరును నిరసిస్తూ అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా 'జైల్ భరో ఆందోళన' చేపట్టనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. బుధవారం ముంబయి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈసీ పనితీరు దేశ ప్రయోజనాలకు అనుగుణంగా లేదని విమర్శించారు. అక్టోబర్ 2న ముంబయిలోని శివాజీ పార్క్ నుంచి ఆందోళన ప్రారంభిస్తామని చెప్పారు.ఈ ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొనాలని దీప్కే పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం తీరుపై సమిష్టిగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆందోళనలను పరిష్కరించేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు.

అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

(మొదటి పేజీ తరువాయి)

20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు.

దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఆల్ ఇండియా కన్జూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇదిలా ఉండగా.. రూ.2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ.2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ.2,000లోపే ఉన్నాయి.

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి

కడప,సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి సవిత తెలిపారు. 'రైజింగ్ రాయలసీమ'లో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా ప్రకటిస్తారని చెప్పారు. ఇందుకోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. **సాగునీటికి ప్రత్యేక ప్రాధాన్యం** హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులకు రూ.26 వేల కోట్లు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఎకరాకు నీరు అందించడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. **గిడ్డంగులు.. శీతల గిడ్డంగులు** ఉద్యాన పంటల నిల్వ, రవాణా, మార్కెటింగ్‌కు అనుగుణంగా గిడ్డంగులు, శీతల గిడ్డంగులు నిర్మిస్తామని సవిత తెలిపారు. పులివెందులలో తాగునీటి కోసం రూ.480 కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పులివెందుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

(మొదటి పేజీ తరువాయి)

వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

ఏపీలో పెట్టుబడుల ప్రవాహానికి ముంబై రోడ్‌షో శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రోడ్‌షోలో ప్రముఖ పారిశ్రామిక సంఘాలు, వాణిజ్య సంస్థలు, విదేశీ వాణిజ్య ప్రతినిధులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు కావలసిన భూమి, సహజ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ, పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఈ రోడ్‌షోలో ప్రధానంగా బీఎఫ్ఎస్ఐ, ఫిన్‌టెక్, జౌళి-వస్త్ర రంగం, ఫార్మాస్యూటికల్స్ , లైఫ్ సైన్సెస్, కెమికల్స్ ,పెట్రోకెమికల్స్, పోర్టులు,షిప్పింగ్ లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్,ఎఫ్ఎమ్‌సిజి (ఈఓఅఉ), గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాలలో ఉన్న విస్తృత అవకాశాలను ప్రత్యేకంగా వివరించారు. ఇక ప్రభుత్వం 3ూ కాన్సెప్ట్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సర్వీస్, స్టెబులిటీ) విధానంతో పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. **విశాఖ సదస్సుకు సన్నాహాలు:**రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర వ్యూహంలో భాగంగా ఈ రోడ్‌షో నిర్వహించినట్టు మంత్రి తెలిపారు. ఈ రోడ్ షో నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 'సీఐఐ (అఎఎ) భాగస్వామ్య సదస్సు'కు ఆరంభ వేదికగా నిలిచిందన్నారు. ఈ రోడ్‌షో ద్వారా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ కంపెనీలు రాబోయే విశాఖ సదస్సులో పాల్గొని, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలు మరింత విస్తృతమైనట్టు మంత్రి తెలిపారు.

వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

● గ్యాస్ గోడౌన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో అరుణ దేవి



ఆదోని, సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో వినియోగదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆదోని ఆర్డీవో అరుణ దేవి హెచ్చరించారు. బుధవారం మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల కేంద్రంలోని గ్యాస్ గోడౌన్‌ను స్థానిక తహసీల్దార్, సీఎస్‌డీటీ, డీఐఓలతో కలిసి ఆదోని ఆర్డీవో అరుణ దేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని సిలిండర్ల నిల్వలు, పంపిణీ రిజిస్టర్లు, సరఫరా విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం కౌతాళం, యరిగిరి గ్రామాల్లో 'దీపం' పథకం లబ్ధిదారులతో ఆర్డీవో నేరుగా మాట్లాడారు. డెలివరీ సమయంలో చెల్లించాల్సిన అసలు ధరలు, అనుమతించిన ఛార్జీల వివరాలను వారికి వివరించారు. ఎవరైనా డెలివరీ బాయ్స్ లేదా ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అదనపు మొత్తాలు డిమాండ్ చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు నిబంధనలు అతిక్రమించకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.గోడౌన్ తనిఖీ అనంతరం కౌతాళంలో ఫేజ్-6 కింద జరుగుతున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష రీ-సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ (జీటీ) పనులను ఆర్డీవో పరిశీలించారు. పనుల పురోగతిని మ్యాపుల ద్వారా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి వివాదాలకు తావులేకుండా రీ-సర్వే పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం తహసీల్దార్, సివిల్ సప్లైస్ అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ చైర్మన్‌గా నబీ రసూల్



గార్లదిన్నె, సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): మండలంలోని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నూతన స్కూల్ కమిటీ చైర్మన్‌గా నబీ రసూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కమిటీ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కమిటీ పనిచేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, అనంతపురం జిల్లా స్థానిక ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, దిసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు తదితరులు నూతన చైర్మన్ నబీ రసూల్‌ను అభినందించారు.పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులతో సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరద ఉధృతిలో ఆర్టీసీ బస్సు

విడపనకల్లు: సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): మండలంలోని ఉండబండ వంకలో వరద ఉధృతికి ఏపీఎస్ఆర్టీసీ బస్సు చిక్కుకుంది. దర్గా హోన్నూరు నుంచి ఉరవకొండకు వెళ్తున్న బస్సు వంక దాటుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో ఉన్న సుమారు 20 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. గ్రామస్తులు అప్రమత్తమై ప్రయాణికులను రక్షించారు. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో వంక ఉధృతంగా ప్రవహించినట్లు సమాచారం.



గొలుసు దొంగలపై పోలీసుల 'స్పెషల్ ఫోకస్'

● జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు.. మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన ● చైన్ స్నాచింగ్‌లపై పోలీసుల నిఘా ముమ్మరం ● ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు ● రాత్రి వేళల్లో పెట్రోలింగ్ తీవ్రతరం ● అనుమానిత వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నజర్ ● పాత నేరస్తుల కదలికలపైనా పోలీసుల దృష్టి ● ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలి ● అనుమానాస్పద కదలికలు కనిపిస్తే 112కు సమాచారం ఇవ్వాలి ● సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ● నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ



అనంతపురం, సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న గొలుసు దొంగతనాల నేపథ్యంలో పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, పెట్రోలింగ్‌ను విస్తృతం చేశారు. ప్రధాన కూడళ్లు, జిల్లా సరిహద్దుల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.రాత్రి వేళలు, తెల్లవారుజామున పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతున్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.ఈ సందర్భంగా



మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. రద్దీ లేని ప్రాంతాలు, చీకటి రహదారుల్లో ఒంటరిగా వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. బంగారు ఆభరణాలు బహిరంగంగా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లే మహిళలు వీలైనంత వరకు గుంపులుగా వెళ్లాలని తెలిపారు.ఇళ్ల ముందు ముగ్గులు వేసే సమయంలో, కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు పరిసరాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. చిరునామాలు అడుగుతూ ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉం డాలని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే 112 కు లేదా సమీప పోలీ స్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరి రక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

రాయలసీమకు హార్టికల్చర్ హబ్ గేమ్ ఛేంజర్

పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావంగా 300 ట్రాక్టర్లతో రైతుల భారీ ర్యాలీ



పులివెందుల సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): రాయలసీమను వ్యవసాయ, ఉద్యానవన (హార్టికల్చర్) రంగాల్లో అగ్రగామిగా నిలపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు.రైజింగ్ రాయలసీమ కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ హబ్ విధానాన్ని వచ్చే నెల 2వ తేదీన మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నట్లు బీటెక్ రవి తెలిపారు.ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పులివెందులలో రైతులు సుమారు 300 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి బీటెక్ రవి మాట్లాడారు.కేంద్ర గ్రాంట్లు,ఇతర నిధులతో కలిపి దాదాపు రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను సస్యశ్యామలం చేసి,పండ్ల తోటలను పెద్దఎత్తున అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.గతంలో పులివెందుల నియోజకవర్గం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినా చేయలేని పనులను నేడు చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు.జలజీవన్ మిషన్,అమృత్ పథకాల ద్వారా నియోజకవర్గంలోని 299 గ్రామాలకు శాశ్వతంగా తాగునీరు అందిస్తున్నట్లు వెల్లడించారు.గతంలో పైడిపాలెం,గండికోట ప్రాజెక్టుల ద్వారా చిత్రావతికి కృష్ణా జలాలు తెచ్చి సాగునీరు అందించిన ఘనత కూడా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.ప్రస్తుతం లింగాల మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎండిపోతున్న అరటి తోటలను కాపాడేందుకు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, చెరువులను కృష్ణా జలాలతో నింపే పనులను వేగవంతం చేశామని చెప్పారు.1983 నుంచి పులివెందులలో టీడీపీ ఒక్కసారి కూడా గెలవకపోయినా,ముఖ్యమంత్రి ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి,తాగు-సాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. రాబోయే స్థానిక,మున్సిపాలిటీ ఎన్నికల్లో తమకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే పులివెందులను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ప్రజలను కోరారు.

పదవులు ముగిసినా ప్రజాసేవే నాయకులకు గుర్తింపు

ప్రజల నమ్మకం పొందిన నాయకుల సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయి

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా వెల్దుర్తి పట్టణంలోని వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ సుంకన్న, మాజీ ఎంపీపీలు బొమ్మన సరళ, లక్ష్మీదేవమ్మతో పాటు ఎంపీటీసీలను సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ పదవులు ముగిసినా ప్రజలతో నాయకులకు ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగాలని అన్నారు. పదవులు మారినా ప్రజాసేవే నాయకులకు నిజమైన గుర్తింపును తీసుకొస్తుందని పేర్కొన్నారు. అందరి సహకారంతో మొదటి రెండున్నర సంవత్స రాలు మాజీ ఎంపీపీ బొమ్మన సరళ, అనంతరం రెండున్నర సంవత్సరాలు మాజీ ఎంపీపీ లక్ష్మీదేవమ్మ తమ బాధ్యతలను సజావుగా నిర్వర్తించడంతో పాటు మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుల సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని శ్రీదేవమ్మ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ రవిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి షమీర్ కుమార్ రెడ్డి, ఆర్టీఏ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ పంచాయతీరాజ్, యువజన విభాగం అధ్యక్షులు, జిల్లా కమిటీ రైతు సంఘం నాయకులు, మండల కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

“ బడులు ఉన్నాయి.. పథకాలు ఉన్నాయి.. బాలుడు మాత్రం పనిలో ఉన్నాడు ”

ఎనిమిదేళ్ల బాలుడి వెట్టి చాకిరీ

బడిలో ఉండాల్సిన వయసులో పశువుల కాపలాకు.. కన్నీళ్లతో బాలుడి వేడుకోలు

నెల్లూరు/ప్రకాశం: సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): బడిలో పుస్తకాలతో, ఆటపాటలతో గడపాల్సిన ఎనిమిదేళ్ల బాలుడు పశువుల కాపలాకు వెళ్లాల్సిన దుస్థితి కలచివేస్తోంది. బాల కార్మికత్వం నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపడుతున్నప్పటికీ, ఆచరణలో ఇంకా చిన్నారులు పనుల్లోకి నెట్టబడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. **నెల్లూరు జిల్లా బాలుడు.. ప్రకాశం జిల్లాలో పని** అందుతున్న సమాచారం ప్రకారం.. బాలుడిది నెల్లూరు జిల్లా నర్రవాడ. పేద కుటుంబానికి చెందిన ఈ బాలుడిని ప్రకాశం జిల్లా రాచవారిపాళెం సమీపంలో పశువుల కాపలాకు పెట్టినట్లు వీడియోలో వెల్లడవుతోంది. పని చేయలేక ఇబ్బందులు పడుతున్న బాలుడు కన్నీళ్లతో వేడుకుంటున్న దృశ్యాలు హృదయాన్ని కలచివేస్తున్నాయి. **బాల్యం బడిలో ఉండాలి.. పనిలో కాదు** ఎనిమిదేళ్ల వయసులో ఒక చిన్నారి చేతిలో పుస్తకం, పెన్సిల్ ఉండాలి. పాఠశాలలో విద్యనభ్యసిస్తూ తన బాల్యాన్ని ఆస్వాదించాలి. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు, జీవనోపాధి సమస్యలు లేదా ఇతర కారణాలతో చిన్నారులు పనుల్లోకి వెళ్లాల్సి వస్తే అది కేవలం ఆ కుటుంబానికే పరిమితమైన సమస్య కాదు.. సమాజం, ప్రభుత్వం కలిసి పరిష్కరించాల్సిన సామాజిక సమస్య. **ప్రభుత్వ పథకాలు ఉన్నా.. పిల్లలు ఎందుకు పనిలోకి?** బాలల విద్య కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. నిర్బంధ విద్య, పాఠశాలల్లో వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ ఒక పేద తల్లి తన ఎనిమిదేళ్ల బిడ్డను పశువుల కాపలాకు పంపాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్నది కీలక ప్రశ్నగా మారింది. కుటుంబానికి తగిన ఆదాయం లేకపోవడమా?ఉపాధి అవకాశాల కొరతా?ప్రభుత్వ పథకాలు కుటుంబానికి పూర్తిగా అందకపోవడమా?పిల్లల విద్యపై అవగాహన లోపమా?లేదా స్థానిక స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థలు బలహీనంగా ఉన్నాయా? **ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన అవసరం ఉంది. ఒక్క బాలుడిని రక్షించడం సరిపోదు** ప్రభుత్వం వెంటనే స్పందించి బాలుడిని పనిలో నుంచి బయటకు తీసుకురావడం తక్షణ ఉపశమన చర్య. అయితే ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలంటే ఆ కుటుంబ పరిస్థితులను కూడా అధికారులు పరిశీలించాలి. ఆ కుటుంబానికి అవసరమైన సంక్షేమ పథకాలు అందుతున్నాయా? బాలుడి విద్య కొనసాగేందుకు అవసరమైన సహాయం అందుతుందా? కుటుంబానికి ప్రత్యామ్నాయ జీవనోపాధి లేదా సామాజిక భద్రత కల్పించగలమా? అనే అంశాలపై దృష్టి పెట్టాలి. **ఇలాంటి పిల్లలు ఇంకా ఎంతమంది?** ఒక వీడియో బయటకు రావడంతో ఒక బాలుడి పరిస్థితి వెలుగులోకి వచ్చింది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న పిల్లలు ఇంకా ఎంతమంది ఉన్నారనే ప్రశ్న కూడా ముందుకు వస్తోంది. పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరుకాని పిల్లలు, మధ్యలో చదువు మానేసిన వారు, కుటుంబ ఉపాధి కోసం పనుల్లోకి వెళ్లే చిన్నారులపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి అవసరం. **మూల కారణాలపై దృష్టి పెడితేనే శాశ్వత పరిష్కారం** బాల కార్మికత్వాన్ని అరికట్టేందుకు కేవలం తనిఖీలు, కేసులు, తాత్కాలిక చర్యలు మాత్రమే సరిపోవు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, ఉపాధి, విద్య, సామాజిక భద్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలి. **ప్రతి చిన్నారి బడిలో ఉండాలి.. పనిలో కాదు.** ప్రతి బాలుడి చేతిలో పుస్తకం ఉండాలి.. బాధ్యతల భారం కాదు. ఈ ఘటన ఒక బాలుడి దుస్థితిని మాత్రమే కాకుండా.. బాల కార్మికత్వం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక సమస్యలను మరోసారి మన ముందుకు తెచ్చింది. వాటి మూలాలను గుర్తించి పరిష్కరించడమే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేసే నిజమైన మార్గం. **పశువుల కాపలాలో ఎనిమిదేళ్ల బాలుడు.. కన్నీళ్లు పెడుతూ బాలుడి వేడుకోలు మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలి.. బాలుడి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి** బడికి వెళ్లి చదువుకోవాల్సిన వయసులో పశువుల కాపలాకు వెళ్లిన ఎనిమిదేళ్ల బాలుడి కన్నీళ్లు కలచివేస్తున్నాయి. పని చేయలేక, తనను అక్కడి నుంచి తీసుకెళ్లాలని బాలుడు కన్నీళ్లు పెడుతూ వేడుకుంటున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. **నెల్లూరు జిల్లా బాలుడు.. ప్రకాశం జిల్లాలో కాపలా** వీడియోలో కనిపిస్తున్న వివరాల ప్రకారం బాలుడిది నెల్లూరు జిల్లా నర్రవాడ. ప్రకాశం జిల్లా రాచవారిపాళెం సమీపంలో పశువుల కాపలాకు బాలుడిని పెట్టినట్లు సమాచారం. చిన్న వయసులోనే పనిలోకి వెళ్లాల్సిన పరిస్థితి బాలుడి కుటుంబ ఆర్థిక స్థితిపై కూడా ప్రశ్నలు






లేవనెత్తుతోంది. **“నన్ను తీసుకెళ్లండి” అంటూ కన్నీళ్లతో వేడుకోలు** పని చేయలేక ఇబ్బందులు పడుతున్న బాలుడు కన్నీళ్లు పెట్టుకుంటూ తనను అక్కడి నుంచి విముక్తి కల్పించాలని వేడుకుంటున్న దృశ్యాలు హృదయాన్ని కలచివేస్తున్నాయి. బడిలో ఉండాల్సిన చిన్నారి ఇలా కన్నీళ్లతో సహాయం కోసం వేడుకోవడం సమాజాన్ని ఆలోచింపజేస్తోంది.**మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలి** ఈ ఘటనపై మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. బాలుడి పరిస్థితిని అధికారులు వెంటనే పరిశీలించి, అతడిని పనిలో నుంచి విముక్తి కల్పించడంతో పాటు, అతడి కుటుంబ పరిస్థితులను పూర్తిగా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.బాలుడి చదువు, భవిష్యత్తుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుని అవసరమైన సహాయం అందించాలని కోరుతున్నారు. బాలుడిని సురక్షితంగా కుటుంబానికి చేర్చి, అతడి విద్య కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.**ఒక్క బాలుడి సమస్యగా చూడొద్దు** ఈ ఘటనను కేవలం ఒక బాలుడిని పనిలో నుంచి బయటకు తీసుకురావడంతో ముగించకుండా, ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఇతర చిన్నారుల పరిస్థితులపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.**పేదరికం కారణంగా ఏ తల్లిదండ్రులూ తమ బిడ్డను పనికి పంపాల్సిన పరిస్థితి రాకూడదు** ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ ఒక ఎనిమిదేళ్ల బాలుడు పనిలోకి ఎలా వెళ్లాల్సి వచ్చింది? కుటుంబానికి అందాల్సిన సహాయం అందిందా? బాలుడి విద్య ఎందుకు ఆగిపోయింది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికి, మూల కారణాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.**బాలుడి కన్నీళ్లకు స్పందన కావాలి**ఒక చిన్నారి కన్నీళ్లతో చేస్తున్న ఈ విజ్ఞప్తి సోషల్ మీడియాలో వైరల్ కావడమే కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లేలా చూడాల్సిన అవసరం ఉంది.“బాల్యం పశువుల కాపలాలో కాదు.. బడిలో ఉండాలి బాలుడి చేతిలో తాడు కాదు.. పుస్తకం ఉండాలి.”మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం ఈ బాలుడికి తక్షణ సహాయం అందించి, అతడిని పనిలో నుంచి విముక్తి కల్పించి, విద్యాభ్యాసానికి మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

బొరుగులు తింటే పురుగుల... ప్రీ

● బొరుగుల్లో ‘ప్రొటీన్’ అంటూ వ్యాపారుల వింత సమాధానాలు ● పురుగులు బయటకొస్తున్నా.. అధికారులు బయటకు రారా? ● బొరుగుల్లో పురుగుల బీభత్సం.. ఫుడ్ అధికారుల జాడేదీ? ● పురుగులు పరుగులు పెడుతుంటే.. అధికారులు ఫైళ్లలో పరుగులు ● అనంతలో... అలెర్ట్ .. ● అలర్ట్.. బొరుగులు తినేవారికి హెచ్చరిక ● అనంతపురం పాతూరులో కలకలం.. వినియోగదారుల ఫిర్యాదులు ● బొరుగులను నీటిలో నానబెట్టగానే పురుగులు బయటపడుతున్నాయంటూ ఆరోపణలు ● ఫిర్యాదు చేసినా పట్టించుకోని వ్యాపారులు? ● “బొరుగుల్లో పురుగులు రావడం సహజమే” అంటూ నిర్లక్ష్య సమాధానాలు ● ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారంటూ ఆగ్రహం ● ఆహార భద్రత అధికారుల తనిఖీలపై ప్రశ్నలు ● ఫిర్యాదులు వస్తున్నా క్షేత్రస్థాయిలో తనిఖీలు లేవంటూ ప్రజల ఆరోపణలు ● రెస్టారెంట్లు, తినుబండారాలపై నిఘా ఏది? ● రోడ్డుపై విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై పర్యవేక్షణ ఏది? ● ఆహార నాణ్యతపై అధికారులు స్పందించాలంటున్న అనంతపురం ప్రజలు ● బొరుగుల్లో పురుగులు ఉన్నాయంటూ వినియోగదారుల ఆరోపణలు.. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన







అనంతపురం, సెప్టెంబర్ 30(నేటి మినిట్ టు మినిట్): అనంతపురం పట్టణంలోని పాత ఊరు ప్రాంతంలో బొరుగులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వినియోగదారుల ఆరోపణల ప్రకారం.. కొన్ని దుకాణాల్లో కొనుగోలు చేసిన బొరుగులను నీళ్లలో నానబెట్టిన తర్వాత వాటిలో పురుగులు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. అయితే బొరుగులను నానబెట్టకుండా పరిశీలిస్తే పురుగులు కనిపించడంలేదని వారు అంటున్నారు. ఈ విషయాన్ని వ్యాపారస్తుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, తగిన స్పందన రావడం లేదని కొందరు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. బొరుగుల్లో పురుగులు రావడం సహజమేనంటూ కొందరు వ్యాపారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వారు చెబుతున్నారు.**ఫిర్యాదులు చేసినా చర్యలు లేవంటున్న ప్రజలు**తమ ఆరోగ్యానికి సంబంధించిన సమస్య కావడంతో సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆహార నాణ్యత విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.**ఫుడ్ సేఫ్టీ అధికారులపై ప్రశ్నలు** అనంతపురం పట్టణంలో ఆహార పదార్థాల నాణ్యతపై తనిఖీలు ఎంతవరకు జరుగుతున్నాయనే ప్రశ్నలు కూడా ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడంలో ఆలస్యం చేస్తున్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిశీలిస్తామని చెబుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎప్పుడు జరుగుతాయో స్పష్టత లేదని స్థానికులు అంటున్నారు.అనంతపురం నగరంలోని తినుబండారాలు, రెస్టారెంట్లు, రోడ్డు పక్కన విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.**ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపైనా ఆందోళన** రెస్టారెంట్లు, తినుబండారాల విషయంలో ఆహార భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆహారం కారణంగా అనారోగ్యానికి గురైన ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాతే స్పందించకుండా, ముందస్తుగా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అలాగే రోడ్లపై విక్రయించే తినుబండారాలు, పాలు, ఇతర నిత్యావసర ఆహార పదార్థాల నాణ్యతపైనా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు** బొరుగుల్లో పురుగులు ఉన్నాయంటూ వస్తున్న ఈ ఆరోపణలపై సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి, వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు. ప్రజలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను పారదర్శకంగా వెల్లడించడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. బొరుగుల్లో నిజంగానే పురుగులు ఉన్నాయా? లేక నిల్వ విధానం కారణంగా సమస్య ఏర్పడిందా? అధికారుల తనిఖీల్లోనే అసలు విషయం తేలాల్సి ఉంది.అనంతపురం ప్రజలారా.. ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత, ప్యాకింగ్, గడువు తేదీ వంటి అంశాలను పరిశీలించి జాగ్రత్తలు పాటించండి.

M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782, HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.